ఈనాడు



# ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి చేయూత

**తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే:** నగరంలోని ప్రభుత్వ ప్రసూతి వైద్య సంస్థ ఆసుపత్రికి రుయా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చినబాబు సహకారంతో హైదరాబాద్‌కు చెందిన మెడికో అబ్రాడ్ సంస్థ రుతురుమాళ్ల వెండింగ్ మిషన్‌ను వితరణగా అందించారు. గురువారం ఆసుపత్రి వద్ద ఇంఛార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ భారతికి మెడికో అబ్రాడ్ సంస్థ సంచాలకురాలు లావణ్య నాప్‌కిన్ వెండింగ్ మిషన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు నెలసరి సమయంలో సరైన శుభ్రత పాటించకపోతే అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉంది. అదేవిధంగా ప్రసూతి ఆసుపత్రికి వచ్చే పేదలు కాన్పుల అనంతరం సాధారణ వస్త్రాలనే వినియోగిస్తారు. సురక్షితం కాని ఈ విధానంతో మహిళలు ఇబ్బంది పడకుండా నూతన నాప్‌కిన్ వెండిగ్ మిషన్‌ను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో యూరప్ గోమెల్ మెడికల్ యూనివర్సిటీ వైసడీన్ ఇహర్ పోల్ట్, ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ అశోక్‌కుమార్ రెడ్డి, రుయా ఆర్ఎంవో డాక్టర్ శ్రీహరి, ప్రసూతి ఆసుపత్రి రక్తనిధి అధికారులు ఫాహిమ్, హరిత, జగీలగోపి, జితేంద్ర, అశోక్, పీఆర్వో కిరణ్, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

Page No:- 4, Date: 22/06/2018, Friday, Tirupathi Edition